W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

4-4-2026

వరంగల్









## శ్రీ గోవిందరాజ స్వామి రథయాత్రలో 2వ రోజు

చరిత్రకు నిలయమైన శ్రీ గోవిందరాజ స్వామి రథోత్సవం రెండో రోజు పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారి రథం దుర్గేశ్వర స్వామి ఆలయం మీదుగా పిన్న వారి వీధి చిన్న కోనేల ఎల్లం బజారు నుండి మెయిన్ రోడ్డు లోని సత్య హాస్పిటల్ వరకు చేరుకుంది.

02

# మహబూబాబాద్ పోలీస్ శాఖలో శబరీష్ మార్క్

మహా వరంగల్ బ్యూరో

## అవినీతి తిమింగలాలకు ఇక చమటలే!

- సిఐల బదిలీలు కేవలం ఆరంభమే
- ప్రక్షాళనలో తదుపరి టార్గెట్ ఎవరు?

న్యాయం తప్పి అవినీతికి పాల్పడితే వేటు తప్పదని తన కిందిస్థాయి అధికారులతో పాటు సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ స్ట్రాంగ్ సిగ్నల్స్ ఇస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఖాకీ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో దూసుకుపోతున్న ఎస్పీ శబరీష్ , తాజాగా శాఖలో పనిచేస్తున్న అవినీతి తిమింగలాల పని పట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.



### వణుకుతున్న అవినీతి తిమింగలాలు.!

చట్టాన్ని చుట్ట చుట్టేసి, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కొందరు కిందిస్థాయి అధికారుల గుండెల్లో ఇప్పుడు ఎస్పీ పేరు వింటేనే వణుకు మొదలైంది. “పని చేసే వాడికి నా అండ ఉంటుంది. తప్పు చేసే వాడికి శిక్ష తప్పదు” అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్పీ శబరీష్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచారు.

03



04

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో బదిలీల కలకలం

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత కొంతకాలంగా ఇన్స్పెక్టర్ల బదిలీలు జరగనున్నాయని డిపార్ట్మెంట్ లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ చర్చలకు పోలీస్ కమిషనర్ చెక్ పెట్టనున్నట్లు సమాచారం. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. అధికారుల బదిలీలకు సంబంధించిన లిస్ట్ రెడీ అయిందని సీపీ ప్రకటించడమే తరువాయి అని పోలీస్ శాఖ లో గుసగుసలు వినిపిస్తున్నాయి.



03

## వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స, సదుపాయాల పై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత వంటి అంశాల పై ప్రత్యేకంగా దృష్టి సారించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.



# శ్రీ గోవిందరాజ స్వామి రథయాత్రలో 2వ రోజు

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

**మహా వరంగల్ బ్యూరో:** చరిత్రకు నిలయమైన శ్రీ గోవిందరాజ స్వామి రథోత్సవం రెండో రోజు పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారి రథం దుర్గేశ్వర స్వామి ఆలయం మీదుగా పిన్న వారి వీధి చిన్న కోనేల ఎల్లం బజారు నుండి మెయిన్ రోడ్డు లోని సత్య హాస్పిటల్ వరకు చేరుకుంది. ఈ రథ యాత్ర ఆలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ పర్యవేక్షణలో వైభవంగా పురవీధుల గుండా స్వామి వారి రథ యాత్ర వైభవంగా కొనసాగింది, ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి రథ యాత్రలో పాల్గొన్న ముదిరాజులకు అర్చక స్వాములకు కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవిందరాజస్వామి రథయాత్రలో ఎంతో విశేషం ఉందని పూర్వం నుండే సకల కులాల వారిని సంఘటితం చేయడంలో స్వామివారి రథయాత్ర ముఖ్యమైనదిగా పేర్కొన్నారు, వడ్రంగి వారు రథానికి మరమ్మత్తులు చేయగా పద్మశాలీలు నూతన వస్త్రాలు సమర్పిస్తే మేర వాళ్లు కుడుతారు, కుమ్మరి వారు కొత్త కుండలో అన్నం వండుతారు, రజకులు దృష్టి తీస్తారు, మున్నూరు కాపులు రథానికి తాడులు కడతారు, కురుమలు పూలదండలు తెస్తారు ,మాదిగలు డప్పు మోతలు మోగిస్తారు, కుమ్మరి వారు రథచక్రాల బిగింపు చేస్తారు, ముదిరాజులు రథసారదులుగా ముందుండి పురవీధుల మీదగా ఊరేగింపు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రథసారథులు పద్మ శ్రీనివాస్, మహేష్ వలసకూరి గోపి యాట వీర ప్రతాప్, గుండ్ర చందర్, గణేష్ ,నర్ర రాజేష్, శివ, పొన్నాల వేణు, నరహరి బాలు, కూరాకుల అరుణ్, నవీన్, మాధవ్, శశిధర్, బబ్లు సంగినేని దేవేందర్, శివ, చెమ్మలసాగర్ ,వెంకట్, బల్సుకురి రాజేందర్, కిరణ్, అఖిల్, కేశవ్, చింతాకుల రాజకృష్ణ, భీష్ కుమార్, జెట్టబోయిన రమేష్, ప్రభాకర్, కిరణ్, సన్నీ, యాట, రాకేష్, ఉమేష్, తదితరులు మరియు చాత్తాద శ్రీ వైష్ణవ అర్చక బృందం గోవిందరాజస్వామి ఆలయం వారు పాల్గొన్నారు.

# ఆర్టీఏ సేవలు మరింత సులభతరం




**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రవాణాశాఖ కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్స్ 'సారథి', 'వాహన్' వ్యవస్థలోకి మారిపోయింది. ఇప్పుడు సామాన్య వాహనదారులకు కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు నుంచి పెద్ద ఉపశమనం లభించినట్లే అని చెప్పవచ్చు. లెర్నర్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) కోసం కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆధార్ ఆధారిత ధ్రువీకరణతో ఇంట్లోనే ఉండి ఆన్లైన్ పరీక్ష రాసి లైసెన్స్ పొందే వెసులుబాటు లభించింది. అలాగే కొత్త లైసెన్సులే కాకుండా, గడువు ముగిసిన వాటి పునరుద్ధరణ, చిరునామా మార్పు, డూప్లికేట్ జారీ వంటివన్నీ ఆన్లైన్ ద్వారానే పూర్తి కానున్నాయి. దీంతో కార్యాలయం చుట్టూ తిరిగే శ్రమ తప్పడమే కాకుండా ప్రజలకు దళారుల బాధ కాస్త తప్పినట్లే.

# అమ్మవారికి వెండి సమర్పించిన తోట ప్రసాద్



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం 34 డివిజన్, శివనగర్ లోని మెట్లబావి శ్రీ ధన మైసమ్మ దేవాలయం, అమ్మవారి వెండి పాదాలకు వెండి సమర్పించడానికి అనేకమంది భక్తులు ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శివనగర్ కు చెందిన తోట ప్రసాద్ శ్రీలత దంపతులు 100 గ్రాముల వెండికి గాను రూ. 23000 వేల రూపాయలను ఆలయ అధ్యక్షులు తోట సంధ్య బాబన్న కు అందజేశారు. అనంతరం ఆలయ అధ్యక్షులు తోట బాబన్న అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి వెండి బహుకరించిన తోట ప్రసాద్ శ్రీలత దంపతులకు అమ్మవారి చిత్రపటం అందించి వారిని అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు వెంకన్న పాల్గొనడం జరిగింది.



# వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స, సదుపాయాల పై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత వంటి అంశాల పై ప్రత్యేకంగా దృష్టి సారించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. గడువు ముగిసిన మందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే వేరు చేసి తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన ఔషధాలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాంబశివరావు, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, ఆసుపత్రి అధికారి డా. కిషన్, డా. ప్రవీణ్ ఇతర వైద్య సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.





# మహబూబాబాద్ పోలీస్ శాఖలో శబరీష్ మార్క్

న్యాయం తప్పి అవినీతికి పాల్పడితే వేటు తప్పదని తన కిందిస్థాయి అధికారులతో పాటు సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ స్ట్రాంగ్ సిగ్నల్స్ ఇస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఖాకీ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో దూసుకుపోతున్న ఎస్పీ శబరీష్ , తాజాగా శాఖలో పనిచేస్తున్న అవినీతి తిమింగలాల పని పట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

- మహా వరంగల్ బ్యూరో




## వణుకుతున్న అవినీతి తిమింగలాలు.!

చట్టాన్ని చుట్ట చుట్టేసి, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కొందరు కిందిస్థాయి అధికారుల గుండెల్లో ఇప్పుడు ఎస్పీ పేరు వింటేనే వణుకు మొదలైంది. "పని చేసే వాడికి నా అండ ఉంటుంది. తప్పు చేసే వాడికి శిక్ష తప్పదు" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్పీ శబరీష్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచారు.

**బాధితుడి కన్నీరు తుడవని ఖాకీ డ్రెస్ ఎందుకు? న్యాయం వైపు అడుగులు వేసి ప్రజల నమ్మకాన్ని కాపాడండి జిల్లా ఎస్పీ శబరీష్ హెచ్చరిక**

## సిఐల తర్వాత వేటు ఎవరిపై...?

ఇటీవలే జిల్లాలో పలువురు సి.ఐ లను బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయం కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని పోలీస్ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. సి.ఐ ల బదిలీల తర్వాత ఇప్పుడు అందరి కళ్లు ఎస్.ఐ లు , కిందిస్థాయి రైటర్లు, హెడ్ కానిస్టేబుళ్ల పై పడ్డాయి. ఎవరైతే స్టేషన్లలో తిష్టవేసి, పైరవీకారులతో చేతులు కలిపి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారో, వారి చిట్టా ఇప్పటికే ఎస్పీ కార్యాలయానికి చేరినట్లు సమాచారం.

## శాఖలో ప్రక్షాళన సామాన్యుడికి భరోసా..

పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుడికి న్యాయం జరగాలని, పైరవీలకు తావుండకూడదని ఎస్పీ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేయడంతో, అక్రమార్కులు ఇప్పుడు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. మొత్తానికి, ఎస్పీ శబరీష్ మార్క్ ప్రక్షాళన తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో కొత్త ఉత్తేజం రావడమే కాకుండా, తప్పు చేసే వారికి మాత్రం సింహ స్వప్నం లా మారుతోంది. తదుపరి బదిలీల జాబితాలో ఎవరి పేర్లు ఉన్నాయో అన్న భయం ఇప్పుడు కిందిస్థాయి సిబ్బందిని వెంటాడుతోంది.

# ఘనంగా ఆలయ గోపురం నిర్మాణ పూజలు

## పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ గుండు బావి ప్రాంతంలో ఉన్న మైసమ్మ దేవాలయం గోపురం నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమం శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి భాగ్యమ్మ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధి సమాజ ఆధ్యాత్మిక అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు, కుసుమ సతీష్, కరీమాబాద్ బిజెపి మండల అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, ఆలయ కమిటీ ముఖ్య సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో బదిలీల కలకలం

- ఇన్స్పెక్టర్ల బదిలీలకు రంగం సిద్ధం?
- అతి త్వరలోనే ఉత్తర్వుల జారీకి సంసిద్ధం.!
- పోస్టింగ్ల పై ఉత్కంఠ రెండేళ్ల తర్వాత భారీగా మార్పులు!
- కీలక పోస్టింగ్‌లపై డిపార్ట్మెంట్‌లో జోరు చర్చ



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో గత కొంతకాలంగా ఇన్స్పెక్టర్ల బదిలీలు జరగనున్నాయని డిపార్ట్మెంట్ లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ చర్చలకు పోలీస్ కమిషనర్ చెక్ పెట్టనున్నట్లు సమాచారం. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. అధికారుల బదిలీలకు సంబంధించిన లిస్ట్ రెడీ అయిందని సీపీ ప్రకటించడమే తరువాయి అని పోలీస్ శాఖ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఒకే స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు పలువురికి ఈసారి స్థానచలనం తప్పదనే టాక్ వినిపిస్తోంది. రెండేళ్ల తర్వాత భారీగా మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉండటంతో అధికారుల్లో రోజురోజుకూ ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందో అని ఇన్స్పెక్టర్లు కొంత ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ విషయం తెలుసుకొన్న కొంతమంది ఇన్స్పెక్టర్లు కీలక పోస్టింగ్‌ల కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది ఇన్స్పెక్టర్లు స్థానిక నేతలను ప్రసన్నం చేసుకొని తద్వారా బదిలీలకు సంబంధించిన సిఫార్సుల లేఖలు ఉన్నతాధికారుల వద్దకు చేరుకున్నాయని, కొన్ని ఫైల్స్ పై సంతకాలు కూడా పూర్తయ్యాయని సమాచారం. అయినప్పటికీ తుది ఆదేశాలు ఆలస్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### చివరి క్షణంలో మార్పులే అడ్డంకులా?

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఇన్స్పెక్టర్ల బదిలీల జాబితా దాదాపు చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. అయితే సిఫార్సుల కారణంగా కొన్ని కీలక స్టేషన్ల పోస్టింగ్ ల విషయంలో చివరి నిమిషంలో మార్పులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా నగరంలోని సెన్సిటివ్ పోలీస్ స్టేషన్లకు ఎవరిని నియమించాలనే అంశం పై ఉన్నతస్థాయిలో చర్చలు జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ బదిలీల ప్రభావం పోలీస్ శాఖలో అధికారుల పనితీరు పై కూడా కనిపిస్తున్నట్లు సమాచారం. ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందో తెలియక అధికారులు కొంతమంది నిరీక్షణలో ఉండగా, మరికొందరు తమకు అనుకూలమైన ప్రాంతాల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### సిఫార్సులు కీలకం?

పోలీస్ శాఖలో బదిలీల్లో రాజకీయ నేతల ప్రభావం ఉందనే చర్చ సాగుతోంది. జిల్లాస్థాయి ప్రముఖులు తమకు అనుకూలమైన అధికారులను తమ ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు నేతలు నేరుగా ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బదిలీల విషయంపై ప్రతి రోజు ప్రచారాలు వస్తున్నాయి. పోలీస్ శాఖలో పరిచయాలు ఉన్న వారు, రాజకీయ నాయకులు, మధ్యవర్తులు, అందరూ తమకు తెలిసిన అధికారులను సంప్రదిస్తూ తాజా సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో గత కొన్ని రోజులుగా కమిషనరేట్ చుట్టూ ఓ విధమైన టెన్షన్ వాతావరణం నెలకొంది.

# తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీంకు రెండవ స్థానం





**మహా వరంగల్ బ్యూరో:** 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పిఆర్ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కాభిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు సంబంధించి శుక్రవారం రాత్రి నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.

# చెరువుల పునర్జీవనంకు ప్రత్యేక కార్యాచరణ

**మహా వరంగల్ బ్యూరో:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలోని చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువులలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ఈ పనులు పూర్తయ్యే సరికి చెరువుల పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, పర్యావరణ సంరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతాయని మంత్రి పేర్కొన్నారు. చెరువులను శుభ్రపరచి, ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఉర్సు రంగ సముద్రం చెరువు, దేశాయిపేట చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.నగరంలోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి మేయర్, కమిషనర్, కలెక్టర్ల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీల అమలు జరుగుతోందని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రూ.5 లక్షల ఉచిత జీవన బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు. టెక్స్‌టైల్ పార్క్ నేపథ్యంలో మహిళలకు కుట్టు యంత్రాల పై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# అమెరికా యుద్ధోన్మాదంపై మోడీ మౌనం వీడాలి

- పార్లమెంటు సాక్షిగా అమిత్ షా పచ్చి అబద్ధాలు
- లొంగిపోయిన మావోయిస్టుల పై ప్రభుత్వ నిర్బంధం
- మాజీ మావోయిస్టులు బూర్జువా పార్టీలతో కలవద్దు
- సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ



**హనుమకొండ మహా:** భారత దేశానికి నష్టం కలిగిస్తున్న అమెరికా యుద్ధోన్మాదం పై ప్రధాని నరేంద్రమోడీ మౌనం వీడాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ కాంక్షతో అనేక దేశాలు ప్రభావితం అవుతున్నాయని, ఇంధన సరఫరాలో ఇక్కట్లతో పాటు భారతదేశంలోని రైతుల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, బియ్యం తదితర వస్తువుల ఎగుమతి నిలిచిపోయిందని అన్నారు. యుద్ధం ప్రభావంతో దేశంలో అన్ని రకాల ధరలు పెరిగి పోతున్నాయని, ప్రజల ఇక్కట్లను తొలగించి భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు, ట్రంప్ దుర్మార్గాన్ని ఆపేందుకు మోడీ మౌనం వీడాలని అన్నారు. మోడీ యుద్ధం పేరుతో దాడి చేస్తున్న దేశాలతో మాట్లాడకుండా యుద్ధం వల్ల నష్ట పోతున్న ఇరాన్ తో మాట్లాడడం దేశానికి అవమానకరమని అన్నారు. ఒకవైపు అమెరికాలోనే 50 రాష్ట్రాలలో ట్రంప్ కు వ్యతిరేకంగా లక్షలాది మంది నిరసనలు తెలుపుతుంటే మన దగ్గర అసమర్థ ప్రధానిగా మోడీ బలహీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అబద్దాలు వల్లే వేశారని, కమ్యూనిస్టులు, మావోయిస్టుల పట్ల తన అక్కసును వెల్లగక్కారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాల్గొని అనేక త్యాగాలు చేసిందని, ఆనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. నక్సలైట్ ఉద్యమం నుండి విడిపడి బయటికి వచ్చిన గద్దర్ ను అమిత్ షా నక్సలైట్ అన్నారని, మరి అదే గద్దర్ చనిపోతే ప్రధాని మోడీ సంతాపం ఎందుకు వ్యక్తం చేశారని నారాయణ ప్రశ్నించారు. గద్దర్ చనిపోతే సంతాపం తెలిపి నందుకు ప్రధాని మోడీని దమ్ముంటే అరెస్టు చేస్తారా అని, లేదా అసత్యాలు పలికిన అమిత్ షా పై కేసు పెడతారా అని ప్రశ్నించారు. హత్యానేరం మోపబడిన అమిత్ షా 12 మందిని చంపించి నిర్దోషినిగా ప్రకటించుకున్న చరిత్ర ఉందన్నారు. నక్సలైట్లను జన జీవన స్రవంతిలో కలవాలని మొదట కోరింది తామేనని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి ఇరు వర్గాలు కాల్పుల విరమణ పాటించాలని తామే సూచించామని అన్నారు. కానీ కేంద్రం అమానుషంగా వ్యవహరించి బయటికి వచ్చిన హిడ్మా లాంటి నక్సలైట్లను వందల మందిని ఎన్ కౌంటర్ చేయించిందని ఆరోపించారు. లొంగిపోయిన మావోయిస్టులకు కూడా ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వడం లేదని, మావోయిస్టులు ఎవరితో మాట్లాడవద్దని నిబంధనలు పెడుతున్నారని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి వస్తామని చెప్పిన మావోయిస్టు నాయకులు పోలీసుల ఒత్తిడితోనే రాలేదని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు సరైన స్వేచ్ఛ, గౌరవం ఇవ్వడం లేదని అన్నారు. మావోయిస్టులు ఇప్పటికైనా స్వేచ్ఛగా, గౌరవంగా బతుకాలని,ప్రజాస్వామ్య బద్ధంగా సీపీఐ వారికి అండగా ఉంటుందని చెప్పారు. 40 ఏండ్ల పాటు వారు జీవితాలను త్యాగం చేశారని, అలాంటి వారు బూర్జువా పార్టీలతో కలువ వద్దని, వారంతా వామపక్ష ఉద్యమంలో భాగం కావాలని కోరారు. కాగా ఇటీవల క్రిష్టియన్ మతంలో చేరితే ఎస్సీ కులం హోదా రద్దు అవుతుందని వచ్చిన తీర్పు సరికాదని, ఏ మతంలో చేరినా మనిషి కులం ఎన్నటికీ మారదని, క్రిష్టియన్ మతంలో చేరినా ఎస్సీ హోదా రద్దు కాదని అన్నారు. కేంద్రం చేపట్టిన ఎస్ఐఆర్ ను తాము వ్యతిరేకిస్తున్నామని, దేశంలో ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసేందుకే కేంద్రం రాష్ట్రాలపై ఎస్ఐఆర్ ను ప్రయోగిస్తున్నదని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి,సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, నేదునూరి రాజమౌళి, యెశబోయిన శ్రీనివాస్, కొట్టేపాక రవి, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు "మీ సేవలు" బంద్

**మహా వరంగల్ బ్యూరో:** మీ సేవా కేంద్రాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుంచి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కోసం ఈ తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కావడానికి 36 గంటల సమయం పట్టనుంది. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో, మీసేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని నిర్వాహకులు ప్రజలకు సూచించారు.

# కొత్త పెన్షన్లకు చేయూత

## వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయింపు

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రతిష్టాత్మకమైన 'చేయూత' పథకం కింద అదనంగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి 2026-27 వార్షిక బడ్జెట్‌లో ఏకంగా రూ.233 కోట్లను కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 42.23 లక్షల మంది నెలనెలా పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోధకాలు బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున ప్రభుత్వం పెన్షన్ అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం రూ.4,016గా ఇస్తున్నారు. జూన్ 2వ తేదీ నుంచి కొత్తగా రెండు లక్షల మందికి పెన్షన్లు పంపిణీ ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. కొత్త పెన్షన్లకోసం దాదాపు 12 లక్షల మంది వేచి చూస్తున్నారు. వీరిలో రెండు లక్షల మందిని మాత్రమే ఎంపిక చేయనున్నారని సమాచారం.